సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,28 ఫిబ్రవరి 2024




# నేడు తాడేపల్లిగూడెంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేద్దాం

### టిడిపి, జనసేన శ్రేణులకు ఎమ్మెల్యే నిమ్మల పిలుపు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**తాడేపల్లిగూడెం హైవే పత్తిపాడు సమీపంలో 28వ తేదీన జరిగే తెలుగు జన విజయ కేతనం జెండా మీ కోసం మీ వెంటే భారీ మహాసభను టిడిపి జనసేన శ్రేణులు విజయవంతం చేసేందుకు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లాలని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. స్థానిక కిరాణా మర్చంట్స్ భవనంలో పాలకొల్లు నియోజకవర్గ స్థాయిలో టిడిపి, జనసేన ముఖ్య నేతలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లు ఈ సభలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రంలో జగన్ అనే రాక్షసుడు నియంతతో యుద్ధం చేస్తున్నామన్నారు. ఇటువంటి తరుణంలోఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరిగే పరిస్థితి ఉండదని, అందుకు అనుగుణంగానే టిడిపి, జనసేన శ్రేణులు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రధానంగా ఓటింగ్ పై దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో టిడిపి జనసేన కూటమి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కష్టించి పనిచేయాలని ఎమ్మెల్యే రామానాయుడు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపి జగన్‌ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. జనసేన జిల్లా నాయకులు బోనం చినబాబు, టిడిపి పరిశీలకుడు పెచ్చేట్టి చంద్రమౌళి మాట్లాడుతూ చంద్రబాబు పవన్ కళ్యాణ్‌ల సభను విజయవంతం చేయాలని కోరారు.

## కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ఘన స్వాగతం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** మంగళవారం ఏలూరు విచ్చేసిన కేంద్ర రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ఏలూరు జిల్లాకలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మర్యాపూర్వకంగా కలిసిపుష్ప గుచ్ఛం అందజేసారు.

## ఎంపి కోటగిరిని సత్కరించిన జెడ్పి చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు పార్లమెంట్ సభ్యులుగా తన పదవీ కాలం ఎంతోసంతృప్తినిచ్చిందని ఎంపి కోటగిరి శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం దిశ సమావేశం అనంతరం ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్ ను జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి శ్రీధర్ మాట్లాడుతూ మంగళవారం జరిగిన సమావేశంలో అజెండాలోని అన్ని అంశాలను సమీక్షించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ఎంపి హోదాలో ఇది ఆఖరి సమావేశంగా బావిస్తున్నానని గత 5సంవత్సరాలుగా పార్లమెంట్ సభ్యునిగా, రాజకీయవాదినిగా ప్రజలకు అందించిన సర్వీసు తనకు సంతృప్తి ఇచ్చిందన్నారు. జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి మన్ననలు పొందేలా ఎంపి కోటగిరి శ్రీధర్ సేవలు అందించారన్నారు. జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ గత 2 సంవత్సరాల్లో తమకు ఎంతో హుందాగా ఎంపి కోటగిరి శ్రీధర్ సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, దిశ కమిటీ సభ్యులు ఉంగుటూరు ఎంపిపి ఘంటా శ్రీలక్ష్మి, చింతలపూడి ఎంపిపి డా.బి.రాంబాబు, కైకలూరు సర్పంచ్ వి. వసంతకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాలి


-ఎర్రకాలువ ప్రాజెక్ట్ అధునీకరణ పనులు చేపట్టాలి


-ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజా సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యతగా చేపట్టిన అన్ని కార్యక్రమాలు అధికారులు సమర్ధవంతంగా అమలు చేసి లక్షితప్రయోజనాలను ప్రజలకు సమగ్రంగా చేరేలా చూడాలని ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్ కోరారు. మంగళవారంస్థానికకలెక్టరేట్‌గౌతమీసమావేశ మందిరం లో ఏలూరు జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ కమిటీ సమావేశం ఎంపి కోటగిరి శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలుపై జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్,జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌తో కలిసి ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ వివిధ పథకాలు జిల్లాలో అమలు జరుగుతున్న తీరు,ప్రగతిని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపి కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ ఎర్రకాలువ రిజర్వాయర్ ప్రాజెక్ట్‌కు సంబంధించి వాల్స్ రిపేర్,అధనపు గేట్ల అమరిక,జంగిల్ క్లియరెన్స్ వంటిపనులు చేపట్టేందుకు జనవనరుల శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా కేంద్రమైన ఏలూరు రైల్వే స్టేషన్‌లో వందేబారత్ రైలు నిలుపుదల విషయంపై ఇప్పటికే ఢిల్లీలోని రైల్వేబోర్డ్ చైర్మన్ ను కోరడం జరిగిందని ఈ విషయంపై సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఉపాధిహామీకి సంబంధించి పాత పనులన్నింటిని వేగవంతంగా పూర్తిచేయాలని అందుకు సంబంధించిన పెండింగ్ బిల్లులన్నీ రెండు రోజుల్లో అప్ లోడ్ చేయాలని పంచాయితీరాజ్ ఎస్ఇని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ ఉజ్వలయోజన కింద గ్యాస్ కనెక్షన్ల పంపిణీ, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ అంశాలపై సంబంధిత అధికారులనుండి సమాచారం రాబట్టారు. సమావేశంలో జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, దిశ కమిటీ సభ్యులు ఉంగుటూరు ఎంపిపి ఘంటా శ్రీలక్ష్మి, చింతలపూడి ఎంపిపి డా.బి. రాంబాబు, కైకలూరు సర్పంచ్ వి. వసంతకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నేడు భీమవరంలో ముఖ్యమంత్రి పర్యటన





**భీమవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 28వతేదీబుధవారంతాడేపల్లిక్యాంపుకార్యాలయంనుండి బయలుదేరి సాయంత్రంపెదఅమిరం హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ నుండి పెదఅమిరంలోని రాధాకృష్ణ కన్వెన్షన్‌కు చేరుకుని గుణ్ణం నరసింహానాగేంద్రరావు(నాగబాబు)రాజరాజేశ్వరిదంపతుల కుమారుడి వివాహానికిహాజరై వధూవరులను ఆశీర్వదించనున్నారు. అనంతరం తాడేపల్లి క్యాంపు కార్యాలయనికి తిరుగు ప్రయాణం అవుతారనిజిల్లాకలెక్టరుసుమిత్‌కుమార్‌గాంధీ ప్రకటనలో తెలిపారు.

# మూడోసారి ప్రధానిగా నరేంద్రమోడీ







- పోలవరం కేంద్రమే నిర్మిస్తుంది - ఏపీలో కూడా అధికారంలోకి బిజెపి
- ల్యాండ్,మైనింగ్,లిక్కర్ మాఫియాతో వైసిపి అవినీతి
- పాలనా దక్షత లేని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
- 5 జిల్లాల బూత్ లెవెల్ కార్యకర్తల సమ్మేళనంలో కేంద్ర రక్షణశాఖమంత్రి రాజ్ నాథ్ సింగ్




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** మళ్లీ మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపడతారని, ఆ తర్వాత పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందని కేంద్ర రక్షణశాఖమంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. ఏలూరులోని ఇండోర్ స్టేడియంలో మంగళవారం సాయంత్రం జరిగిన బూత్ స్థాయి కార్యకర్తల భారీ సమ్మేళనంలోఆయన ప్రసంగించారు.కాకినాడ, అమలాపురం,రాజమండ్రి, నర్సాపురం, ఏలూరు జిల్లాల బూత్ స్థాయికార్యకర్తల సమ్మెలో పాల్గొని కార్యకర్తలను ఎన్నికలకు కార్యోన్ముఖులను చేశారు. సభకు బిజెపిరాష్ట్రప్రధానకార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ(తపన) చౌదరి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రసంగించారు. ఈ సభలో రాష్ట్ర సంఘటన్ మంత్రి మధుకర్ జి,పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వై.సత్యకుమార్, మాజీ ఎంపి సుజనా చౌదరి, కేంద్ర కమిటీ సభ్యులు సోము వీర్రాజు,సాగి కాశీ విశ్వేశ్వర నాద్ రాజు, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ,పాకా సత్యనారాయణ జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్‌తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజ్నాథ్ సింగ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ఈ జనసంద్రం చూస్తే ఏపీలో రాబోయే రోజుల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడనుందని ధీమాగా ఉంద న్నారు. ఒక్క అవినీతి ఆరోపణ లేని ప్రభుత్వం మనది అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి సొంతంగా 370 సీట్లు రావడం పక్కా ప్రతిపక్షాలు మూడోసారి మోడీ ప్రభుత్వం రాదు అని ఆరోపిస్తున్నారు. మూడోసారి మాత్రమే కాదు,నాలుగో సారి కూడా మోడీ ప్రభుత్వం ఏర్పడబోతుంది అన్నారు. అధికారం కోసం కాదు 370 ఆర్టికల్ రద్దు చేసి కాశ్మీర్‌ను భారత్ లో కలిపింది మనమే ట్రిపుల్ తలాక్ ను రద్దు చేసి చూపించింది మనమే అయోధ్య శ్రీరామ మందిరం నిర్మించింది మనమే అని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.అయోధ్య రామ మందిరం ప్రస్తావనతో జై శ్రీరామ్ నినాదంతో సభా ప్రాంగణం హోరెత్తింది. ఏపీ సర్కార్ కు రాష్ట్రంలో అభివృద్ధి చేయాలని లేదు కేంద్రం ఇచ్చే నిధులు ఖర్చు చేయకుండా దోచుకుంటున్నారు. ఏపి సర్కార్‌ల్యాండ్ మాఫియా,సాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా లో మునిగిపోయింది.

ప్రతీ కార్యకర్త బీజేపీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి బూత్ కార్యకర్తలు ప్రతీ లబ్దిదా రుని వద్దకు వెళ్లి మోడీ నమస్కారం పెట్టమన్నారు అని పెట్టి రండి ప్రతీ కొత్త ఓటర్ల వద్దకు వెళ్లి బీజేపీ అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించండి ఎందుకు బీజేపీ కావాలి..? అంటే అవినీతి నిర్మూలనకు, దుష్టుల గుండెల్లో భయం పుట్టడానికి బీజేపీ కావాలి పెట్టుబడులు రావాలన్నా, అభివృద్ధి కావాలన్నా బీజేపీ అధికారంలోకి రావాలి అని రాజ్‌నాథ్‌సింగ్‌అన్నారు.

## పవన్ కళ్యాణ్ చేయకపోతే నేను పోటీ చేస్తా

: మాజీ ఎమ్మెల్యే పులవర్తి




**భీమవరం,మేజర్‌న్యూస్:**భీమవరం నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేయకపోతే జనసేన అభ్యర్థిగా నేను పోటీ చేస్తా అని వెల్లడించిన టిడిపి మాజీ టిడిపి ఎమ్మెల్యే పులవర్తి రామాంజనేయులు. భీమవరం తన స్వగృహంలో మంగళవారం మధ్యాహ్నం మీడియాతో మాట్లాడుతూ నిన్న సోమవారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశానని మీలాంటివారు రాజకీయాల్లో ఉండాలని ఆయన కోరారని, జనసేన అభ్యర్థిగా భీమవరం నియోజకవర్గం నుంచి నేను పోటీ చేయకపోతే జనసేన తరఫున మీరు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారా అని అడిగారని దానికి నేను సిద్ధంగా ఉన్నట్లు తెలిపానని. రెండు రోజుల్లో జనసేన అభ్యర్థిగా భీమవరం నియోజకవర్గం నుంచి ఎవరు పోటీ చేసేది అన్నదానిపై స్పష్టత ఇస్తానని పవన్ కళ్యాణ్ తెలిపారని చెప్పారు. భీమవరంలో పవన్ కళ్యాణ్ పోటీ చేస్తే తన పూర్తి మద్దతు ఇస్తానని రామాంజనేయులు తెలిపారు రెండు రోజుల్లో జనసేనలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు.

# నేడే టిడిపి-జనసేన ఉమ్మడి బహిరంగ సభ







### 6 లక్షల మందికి పైగా హాజరయ్యేందుకు భారీ ఏర్పాట్లు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రాక

**పెంటపాడు, మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం ప్రత్తిపాడు జాతీయ రహదారి వద్ద రేపు జనసేన టిడిపి ఉమ్మడి బహిరంగ సభకు సుమారు 5 లక్షల నుంచి ఏడు లక్షల వరకు జనాభా వస్తారని అంచనా వేసి ఏర్పాట్లు చేస్తున్నారు. భారీ కటౌట్లతో, పగడ్బందీగా బార్కెట్లు ఏర్పాటు చేసి వివిధ రకాల రక్షణ వలయాలను ఏర్పాటు చేశారు. జాతీయ రహదారి పక్కనే ఉండటంతో ఏ విధమైన సమస్యలు తలెత్తకుండా సుమారు 700 మంది పోలీసులు పర్యవేక్షిస్తారని సమాచారం.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా ప్రతి ప్లేస్ లోనూ పోలీసులు నియమించారు. 500 మంది ఒకే వేదికపై కూర్చుంటే విధంగా సుమారు 30 అడుగుల ఎత్తులో భారీ సెట్టింగ్లతో వేదికను ఏర్పాటుచేశారు.రాష్ట్రంలోనిముఖ్య నాయకులకు, విఐపిలకు, పాత్రికేయులకు, మహిళలకు ప్రత్యేకమైన గ్యాలరీలు ఏర్పాటు చేశారు. వేదికకు ప్రక్కన అత్యంత భారీ షెడ్లను ఏర్పాటు చేశారు.ఆహార పానీయాలు అందించేందుకు వాలంటరీ వ్యవస్థను ఏర్పాటుచేశారు.వేదికకు సమీపంలో అత్యంత పెద్దదైన బ్యానర్లు ఫ్లెక్సీలు ఆకర్షణీయంగా ఏర్పాటు చేశారు. రేపు మధ్యాహ్నం ఒంటిగంట నుండి భారీ మోటార్ సైకిల్ ర్యాలీకి తరలి రావాలంటూ ఇరు పార్టీలకు వారి కార్యకర్తలకు సమాచారం ఇచ్చారు. భారీ ర్యాలీ సుమారు మూడు గంటలకు వేదిక వద్దకు చేరుకుంటుందని గుణంగా పార్కింగ్లో ఏర్పాటు చేశామనినిర్వాహకులు తెలియజేశారు. ఇరు పార్టీల అగ్ర నేతలు రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు, నాదెండ్ల మనోహర్ సభాస్థలి వద్దకు చేరుకొనిఉమ్మడి సభ విజయవంతం చేసేందుకు నాయకులు తరలిరావాలని కోరారు. 28నమధ్యాహ్నం 20వేల మందితో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు జనసేన నియోజకవర్గం ఇంచార్జిబుల్శెట్టి శ్రీనివాస్ తెలిపారు. ఈ మోటార్ సైకిల్ ర్యాలీ తాడేపల్లిగూడెం నుంచి జనసేన కార్యకర్తలు నాయకులతో సభాస్థలికి చేరుకుంటుందని ఆయన పిలుపునిచ్చారు.



## అభివృద్ధి-సంక్షేమానికి దిక్సూచి వైసిపి

ఎమ్మెల్యే డిఎన్ఆర్, ఎమ్మెల్సీ జెవిఆర్

**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :**అభివృద్ధి సంక్షేమానికి వైసీపీ దిక్సూచిగా నిలుస్తుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలోని దాకరం , నాయుడుచెరువు ,తేరగూడెం,పేరూరు, పెయ్యేరు గ్రామాలలో 8వ రోజు ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్నారు. పేరూరు , తేరగూడెం గ్రామాలలో రూ 12.60 లక్షల నిధులతో నిర్మించిన సిసిరోడ్డును ప్రారంభించి పెయ్యేరులో వైయస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం ఉంటే మరోసారి ఎన్నికల్లో సత్తా చాటగలమన్నారు.సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వర్గాలు,కులాలు, పార్టీలు,మతాలకు అతీతంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి అందరూ మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ , జడ్పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ , రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత రాసూరి రాధ , దాకరం పిఎసిఎస్ అధ్యక్షులు సోమసత్యనారాయణ , ఎంపీటీసీ కోటే ప్రవీణ్ , నాయకులు మోట్రు ఏసుబాబు,జాస్తి బాబు రాజేంద్రప్రసాద్ , నిమ్మగడ్డ బిక్షాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొంతమంది త్యాగాలు చేయాల్సి వస్తుంది

-జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బొలిశెట్టి శ్రీనివాస్



**పెంటపాడు,మేజర్‌న్యూస్ :**పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం పత్తిపాడు జాతీయ రహదారి వద్ద జనసేన- తెలుగుదేశం ఉమ్మడి బహిరంగ సభకు ఏర్పాట్లను పరిశీలించిన ఇరు పార్టీల నియోజకవర్గ ఇన్చార్జిలు,పార్టీ ముఖ్య నేతలు నేడు జరగబోయే జనసేన తెలుగుదేశం పార్టీ భారీ బహిరంగ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. టికెట్ల కేటాయింపులో పొత్తులో భాగంగా కొంతమందికి టికెట్లు రావాల్సి వస్తుంది. కొంతమంది త్యాగాలు చేయాల్సి వస్తుంది దీనిని జనసేన టిడిపి నాయకులు అర్థం చేసుకుని సమన్వయం పాటించాలని బొలిశెట్టి హితువు పలికారు హితవు పలికారు. దయచేసి వైసీపీ పార్టీ ట్రాప్‌లో పడవద్దు నేడు జరగబోయే మీటింగ్ భగ్నం చేయడానికి వైసిపి ఆడుతున్న ఒక వింత డ్రామా అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన చిలక మధుసూదన్ రెడ్డి,మలినేని బాబి, తాతంశెట్టి నాగేంద్ర,చాగంటి మురళీకృష్ణ,బీవీ రావు. తాడేపల్లిగూడెం తెలుగుదేశం నియోజకవర్గం ఇంచార్జ్ వలవల బాబ్జి నేడు జరగబోయే బహిరంగ సభకు 6 లక్షల మంది వరకు వచ్చేందుకు అనుకూలంగా గతంలో చేసిన ధర్మ పోరాట దీక్ష సభా వేదికలోనే అన్ని విధాలుగా వేదిక ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలుగుదేశం నియోజకవర్గం ఇంచార్జ్ వలవల బాబ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ మాట్లాడుతూ అధికార పార్టీ వారు పన్నుతున్న పన్నాగాలకు భదరకుండా ఈ సభను జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త శ్రమించాలని రాష్ట్ర బాగు కోసం అందరూ కష్టపడవలసిన సమయమని సూచించారు.పోతుల అన్నవరం,దాసరి అప్పన్న,పరిమి రవికుమార్,కిలపర్తి వెంకట్రావు,చుక్కన్నమ నాయుడు, తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


### గ్రామ పంచాయితీ కార్యాలయం - పెదపాలపర్రు

**టెండరు ప్రకటన**

ఆర్.ఓ.సి.నెం : 5/2024 తేది : 20-02-2024

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, పెదలపాలపర్రు గ్రామ పంచాయితీనకు 2024-25 సంవత్సరమునకు అనగా 01-04-2024 నుండి 31-03-2025 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెల్పిన షెడ్యూల్ దాఖలు పనులు నిర్వహించుటకుగాను సీల్డు టెండర్లు ది.29-02-2024వ తేదీ మధ్యాహ్నం 3:00 గం.ల వరకూ గ్రామ పంచాయితీ కార్యాలయం నందు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని (లేదా) వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 4:00 గం. లకు హాజరు అయిన టెండరుదార్ల సమక్షంలో సదరు టెండర్లు తెరవబడును. టెండరు షరతులు మిగిలిన విషయములు కార్యాలయం పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని వివరము | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | పారిశుధ్య పనులు నిర్వహణ - 2 వ్యక్తులు | 01-04-2024 నుండి 31-03-2025 వరకు | రూ.3000/-(లేదా) తత్సమానమైన |
| 2. | మోటారు ఆపరేటర్స్ - 2 వ్యక్తులు | 01-04-2024 నుండి 31-03-2025 వరకు | రూ.3000/-(లేదా) తత్సమానమైన |
| 3. | వీధి దీపములు రిపేర్లు చేయుట (ఎలక్ట్రీషియన్) -1 వ్యక్తి | 01-04-2024 నుండి 31-03-2025 వరకు | రూ.3000/-(లేదా) తత్సమానమైన |

గమనిక : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామ పంచాయితీ నిధులను బట్టి చెల్లింపులు జరుపబడును.
3) టెండర్లు నిర్వహించుటకు (లేదా) రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం॥ **గంటా రాకేష్ కుమార్**, సర్పంచ్
పెదపాలపర్రు గ్రామ పంచాయితీ
ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా

సం॥ **షహనాజ్ బేగం**, కార్యదర్శి
పెదపాలపర్రు గ్రామ పంచాయితీ
ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా

సూర్య
పశ్చిమ గోదావరి
బుధవారం
28 ఫిబ్రవరి 2024




## నిడదవోలు సీటు కోసం జనసేన నేత చేగొండి ప్రకాష్ ప్రయత్నాలు ?

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాజకీయ దురంధరుడు మాజీ మంత్రి చేగొండి హరే రామ జోగయ్య తనయుడు ప్రకాష్ జనసేన పార్టీ తరఫున నిడదవోలు నియోజకవర్గం ప్రయత్నాలు చేస్తున్నారు, ఇప్పటికే మొదటి జాబితా విడుదలైంది, అయితే ఆ జాబితాలో ఆయన పేరు లేకపోవడంతో కంగుతిన్నారు, హరే రామ జోగయ్య కాపు సంఘం కు ప్రాతినిధ్యం వహిస్తూ మొదటి నుంచి జనసేన పార్టీకి అనుకూలంగా ఆయన లేకాస్త్రాలను సంధిస్తున్నారు,

ఇక టిక్కెట్ విషయానికి వస్తే ప్రకాష్ కు చోటు దక్కదని అక్కస్సుతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై కొంత వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని అనుకుంటున్నారు, దీంతో జనసేన పార్టీలో నాయకులు%అ% కలత చెందుతున్నారు, ప్రకాష్ ఆచంట నియోజకవర్గానికి జనసేన ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు,

## ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** నర్సాపురం పాలకొల్లు రోడ్డులో పాలకొల్లు బైపాస్ సమీపంలో ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి చెందింది, వివరాల్లోకి వెళితే సీతారామపురం గ్రామానికి చెందిన మేడిది వెంకట నరసమ్మ, ఆమె భర్త నరసింహ స్వామి ఇరువురు యాక్టివా మోటార్ సైకిల్ పై బంధువుల ఇంటికి సీతారాంపురం నుండి పాలకొల్లు బయలుదేరి వెళుతుండగా పాలకొల్లు అయ్యప్ప స్వామి గుడి సమీపంలోకి వచ్చేసరికి ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మేడిది వెంకట నరసమ్మ (60) అక్కడికక్కడే మృతి చెందింది భర్త నరసింహ స్వామికి గాయాలయ్యాయని పట్టణ పోలీసులు తెలిపారు,

# మహిళ దారుణ హత్యకేసులో ముద్దాయి పట్టివేత

**24 గంటలో హంతకుడ్ని పట్టుకున్న పోలీసులకు ఎస్‌పి అభినందనలు పోలీసులకు రివార్డులు**



**పోలవరం, మేజర్‌న్యూస్:** పోలవరం మండలం కొత్తరామయ్యపేటలో ఆదివారం రాత్రి మహిళ మేడూరి దుర్గ హత్య కేసులో హంతకుడ్ని పోలవరం పోలీసులు 24 గం టల్లో పట్టుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పోలవరం డిఎస్పీ ఎన్ సురేష్కుమార్ రెడ్డి స్థానిక డిఎస్పీ కార్యాలయం వద్ద ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి నిం దితుడ్ని అరెస్టు చూపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఆదివారం రాత్రి హత్యకు గురైన మేడూరి దుర్గ హత్య విషయంలో సిఐ జి మధుబాబు దర్యాప్తులో ప్రత్యేక బృందాలను, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ నిపుణులతో నేర స్థలాన్ని పరిశీలించి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిఘా ఏర్పాటు చేసి హత్యకు పాల్పడిన ముద్దాయిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. హతురాలి దూరపు బందువైన మేడూరి ప్రసాద్ కి మృతురాలికి గత మూడు నెలల క్రితం లైంగిక సంబంధం ఏర్పడిందని, అప్పటి నుండి వారిరువురూ శారీరకంగా కలిసేవారని, ఇటీవల నెల రోజుల నుండి ఆమె వేరే వ్యక్తితో ఫోన్ మాట్లాడుతున్నట్లుగా అనుమానించి నిత్యం ఆమెతో గొడవపడేవాడని తెలిపారు. ఈ నేపథ్యంలో హత్యకు కొద్ది సమయం ముందు ముద్దాయి మృతురాలికి అనేకసార్లు ఫోన్ చేసి ఆమె వేరే వారితో ఫోన్ మాట్లాడుతున్న విషయంపై వాగ్వివాదం పెట్టుకుని కోపంతో ఆమెను చంపాలనే ఇంట్లో కూరగాయలు తరిగే చాకు జేబులో పెట్టుకుని మృ తురాలి ఇంటికి సమీపంలో ఉన్న మామిడి తోటల నుండి వెదురు కంచె దాటి వచ్చేసరికి మృతురాలు వేరే ఎవరితోనో ఫోన్ మాట్లాడుతుండగా ఆమెపై దాడి చేసి వెనుకకు నెట్టి ఆమె బోర్లా పడేసరికి ఆమె అరవకుండా చీరకొంగుతో ఆమె మెడను ఒడిసిపట్టి తన వెంట తెచ్చుకున్న చాకుతో ఆమె మెడ కోసి ఆమె మాట్లాడుతున్న సెల్ ఫోన్ తీసుకుని అక్కడి నుండి పారిపోయి రక్తపు మరకలు అంటుకున్న బట్టలు తన గేదెల పాకల వద్ద మార్చుకుని చాకు రక్తపు బట్టలు మొక్కజొన్న చేలో ఎవరికీ కనపడకుండా దాచినట్లు తెలిపారు. ఆధారాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, మ ద్దాయిని కోర్టులో హాజరుపరచడం జరుగుతుందని, తదుపరి విచారణ చేసు బిన్నామన్నారు. హత్య జరిగిన అతి తక్కువ వ్యవధిలో కేసు మిస్టరీ చేదించడానికి సహకరించిన పోలీసులను జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి అభినందించారని తెలిపారు. దర్యాప్తు బృందంలో సీఐ మధుబాబు, ఎస్ఐ పవన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఏలియా రాజు, సిబ్బంది జె బాబీ, బి బాలాజీరావు, కె కోటేశ్వరరావు, ఎం గంగరాజు, బి రమేశ్, కె నాగరాజు, టిబిఆర్ ప్రసాద్, కె మురళీకృష్ణ, జె నాగలక్ష్మీ, పోలవరం బేస్ స్పెషల్ పార్టీ కానిస్టేబుళ్ళు అశోక్, వీరబాబు, శివ, సతీష్ లను రివార్డులకు సిఫార్సు చేయడం జరిగిందన్నారు.

## నేటి టిడిపి - జనసేన సభకు తరలి వెళ్లాలి



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** నేడు తాడేపల్లిగూడెంలో జరిగే టిడిపి – జనసేన రాష్ట్ర స్థాయి భారీ బహిరంగ సభను విజయవంతం చేయటానికి దెందులూరు నియోజకవర్గం పూర్తి సమాయత్తం అయిందని,4 మండలాల గ్రామాల నుంచి మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో వేలాదిగా తరలి వెళ్లనున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దుగ్గిరాలలోని నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ నాయకులతో చింతమనేని సమావేశమయ్యారు.

సమావేశంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు చెన్నుపాటి గాంధీ, టిడిపి జనసేన రాష్ట్ర స్థాయి సమావేశ దెందులూరు నియోజకవర్గ పరిశీలకులు వసంత సత్యనారాయణ,పెదవేగి,పెదపాడు, దెందులూరు,

ఏలూరు రూరల్ మండలాల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధా,లావేటీ శ్రీనివాస్, మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు),నంబూరి నాగరాజు,సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులుగా కొప్పర్తి వెంకట్



నర్సాపురం,మేజర్ న్యూస్:భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు రాష్ట్ర దగ్గుపాటి పురందరేశ్వరి ఆధ్వర్యంలో పనిచేసే రాష్ట్ర ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యునిగా పట్టణానికి చెందిన (నరసాపురం పార్లమెంట్) లీగల్ సెల్ కన్వీనర్ గా బాధ్యతలు నిర్వర్తిహిస్తున్న కొప్పర్తి వెంకట్ ను నియమించారు. ఈ సందర్భంగా ఆయనకి పలువురు పార్టీ నాయకులు, ప్రముఖులు, నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ పులపర్తి వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు మునుకోటి వెంకటేశ్వర రావు, జిల్లా కార్యదర్శి గునిశెట్టి శ్రీనివాస్, మహిళా మోర్చా నాయకురాలు మోచర్ల శిరీష, సీనియర్ నాయకులు డాక్టర్ ప్రకాష్, కిసాన్ మోర్చా నాయకులు కంచర్ల నాగేశ్వరావు, పట్టణ ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు.

## కామవరపుకోట జెడ్.పి హైస్కూల్‌కి రూ.1 లక్ష విరాళం



**కామవరపుకోట,మేజర్‌న్యూస్ :** కామవరపుకోట జెడ్.పి హైస్కూల్‌కి రూ.1లక్ష విరాళం అందజేసిన చింతలపూడి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కంభం విజయ రాజు. పాఠశాలలో కొంత అభివృద్ధి పనులు చేయవలసి ఉండగా ఈ విషయం గమనించిన విజయ రాజు మంగళవారం పాఠశాల హెచ్ఎంకు 1.లక్ష రూపాయలు నగదు అందజేశారు. పాఠశాల అభివృద్ధి కోసం సాయం చేసిన విజయ రాజుని పాఠశాల అధ్యాపకులు,విద్యార్థులు అభినందించారు. తాను చదివిన ఈ పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని,పాఠశాల అభివృద్ధి కోసం తాను ఏ పని చేయటానికైనా ముందుంటానని విజయ రాజు మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అశోక్ బాబు,కార్యకర్తలు హాజరయ్యారు.

## పాలకొల్లు మున్సిపల్ కమిషనర్ బదిలీ...



పాలకొల్లు, మేజర్ న్యూస్:మున్సిపల్ కమిషనర్ బి.శేషాద్రి బదిలీ అయ్యారు. ఇక్కడకు చీరాల మున్సి పల్ కమిషనర్‌గా పనిచేస్తున్న విజయ సారధి రానున్నారు. ఇప్పటి వరకు పనిచేసిన శేషాద్రి రేపల్లి కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ఆయన మూడు రోజుల క్రితం 15 రోజులు పాటు సెలవు పెట్టారు. ఈ నేపథ్యంలో డిఎంఏ కార్యాలయం నుంచి బదిలీ ఉత్తర్వులు వెలుపడ్డాయి. రాజకీయ పరిణామాలు నేపథ్యంలోనే బదిలీలు జరిగినట్లు పురపాలక సంఘ ఉద్యోగుల్లో బహిరంగంగా వినిపిస్తుంది.

## భూహక్కుల యాజమాన్య చట్టం రద్దు చేయాలని న్యాయవాదుల నిరసన




తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్: ప్రజల ఆస్తులకు భద్రత లేని భూమి హక్కుల యాజమాన్య చట్టాన్ని ప్రవేశపెట్టడం సమంజసం కాదు అంటూ దానిని రద్దు కోరుతూ తాడేపల్లిగూడెం న్యాయవాదులు నిరసన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసినటువంటి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం రద్దు పరచాలని జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి బహిరంగ సభలో రాష్ట్ర న్యాయవాదుల జేఏసీ బుధవారం తాడేపల్లిగూడెంలో తెలుగుదేశం జనసేన ఉమ్మడి కార్యక్రమంలో తమ వాడిని విడిపించడానికి న్యాయవాదులు సిద్ధపడ్డారు. ఇదే విషయమై తాడేపల్లిగూడెం నరసాపురం పాలకొల్లు భీమవరం తణుకు విశాఖపట్నం రాజమండ్రి ఏలూరు ప్రాంతంలో సుడిగాలి ప్రయాణం చేసి న్యాయవాదులను చైతన్యపరిచి ప్రతిపక్ష పార్టీ చేత ఒక నిర్దిష్టమైన హామీ తీసుకుని ఈ చట్టం రద్దుకు ప్రతిపక్షాలు ఉమ్మడి కార్యాచరణ తెలియజేయాలని న్యాయవాదుల విన్నపము. తదుపరి ఈ చట్టాన్ని రద్దు చేసేందుకు స్పష్టమైన హామీ ఇచ్చినట్లయితే వైఎస్ఆర్ ప్రభుత్వం ఓడించడానికి కూడా న్యాయ వాదులు సిద్ధంగా ఉన్నారని ప్రముఖ న్యాయవాది జేఏసీ సభ్యులు మాకా శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఎమ్మెల్యే పార్థసారధికి టిడిపి శ్రేణుల ఘన స్వాగతం



నూజివీడు, మేజర్ న్యూస్ : అధికారికంగా తెలుగుదేశం పార్టీలో చేరిన పెనమలూరు శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలుసు పార్థసారధి మంగళవారం నూజివీడు నియోజకవర్గం లో పర్యటించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ ముఖ ద్వారమైన నూజివీడు మండలం సీతారాంపురం గ్రామం నుండి మోటార్ సైకిల్ ర్యాలీగా పార్థసారథి నూజివీడు వచ్చారు. పార్టీ నాయకులు పార్థసారథికి పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు.

మండలంలోని మీర్జాపురం, గొల్లపల్లి, మరసపూడి, తుక్కులూరు గ్రామాలతో పాటు నూజివీడు పట్టణంలోని పోతిరెడ్డిపల్లి సర్కిల్ చిన్న గాంధీ బొమ్మ తదితర ప్రాంతాలలో కొలుసు పాదసారథి మాట్లాడారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పై విమర్శించారు. రాష్ట్ర భవిష్యత్తు ఒక తెలుగుదేశం పార్టీ పైనే ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. జనసేన తెలుగుదేశం పార్టీ కూటమి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, అభిమానులు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సంగీత ప్రియులకు చేరువయ్యేందుకే సినీ రంగంలోకి -వర్తమాన సంగీత దర్శకుడు దేవ్ జాండ్

### సరిపల్లి నుంచి సినీ రంగంలోకి స్వగ్రామంలో ఘన స్వాగతం






**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** తనకు సంగీతం అంటే ప్రాణమని కోట్లాదిమంది సంగీత ప్రియుల అభిమానాన్ని మనసులను గెలుచుకోవాలంటే సినీ రంగం ఒక మార్గమని భావించి ఆ రంగంలో రాణించటానికి ప్రయత్నిస్తున్నానని వర్తమాన సినీ సంగీత దర్శకుడు దెవ్ జాండ్(ఈగల్ సినిమా మ్యూజిక్ డైరెక్టర్) అన్నారు. సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ గా పనిచేసిన అనంతరం మొదటిసారి మంగళవారం మండలంలోని ఆయన స్వగ్రామం సరిపల్లి విచ్చేసిన సందర్భంగా అభిమానులు, గ్రామస్తులు, స్నేహితులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన కొంతసేపు మీడియాతో ముచ్చటించారు. తన బాల్యమంతా నరసాపురం లోనే గడిచిందని కళాశాల విద్య మద్రాసు వైజాగ్ లోను, ఉన్నత విద్యను అమెరికాలో పూర్తి చేశానని ఆయన అన్నారు. తన తండ్రి జోసఫ్ రాజు కు గిటారు, పియానో వంటి వాయిద్యాలలో మంచి ప్రావీణ్యం ఉందన్నారు.తన తల్లిదండ్రులు స్వర్ణ గీత జోసెఫ్ రాజు చాలా కాలం నుంచి పేదలు, వృద్ధులు అనాధల సంక్షేమం కోసం స్వచ్ఛంద సంస్థలను నిర్వహిస్తున్నారని అన్నారు. తన అభిరుచులను కుటుంబపరంగా ప్రోత్సహించడంతో తాను ఈ స్థాయికి రాగలిగాను అన్నారు. సినీ రంగంలో దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తనకు మంచి మిత్రుడు అని అన్నారు. రవితేజ హీరోగా నటించి తాను సంగీతం అందించిన ఈగల్ చిత్రం విజయం సాధించడం తనలో నమ్మకాన్ని మరింత పెంచిందని ఆయన అన్నారు. ఈ చిత్రానికి పని చేసిన మిగతా ఫ్రేమ్స్ అందరి సహకారం మరువలేనిది అని అన్నారు.

కొత్త వాళ్లను ప్రోత్సహించడంలో హీరో రవితేజ ముందు వరసలో ఉంటారని ఆయన అన్నారు. హీరో తేజ సజ్జ నటిస్తున్న సినిమాకి తన సంగీతం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ చిత్రంతోపాటు మరో రెండు చిత్రాలకు అగ్రిమెంట్ కుదిరింది అని డెవ్ జాండ్ అన్నారు. అనంతరం గ్రామానికి విచ్చేసిన డెవ్ జాండ్ ను గ్రామ సర్పంచ్ ఈదా సురేష్ బాబు, ఎంపీటీసీ చెన్నం వెంకట్రావు,గ్రామ పెద్దలు గమిడి మధుబాబు, రాజ్ కుమార్ , సోడా దాసి శ్రీధర్ , నాని, రిక్కీ, రాజేష్ రాంబాబు తదితరులు సత్కరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు డెవ్ జాండ్‌తో సెల్ఫీలు తీసుకునేందుకు పోటీపడ్డారు.

## జగ్గజీవన్ రామ్ విగ్రహం నెలకొల్పండి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** తాడిత,పీడిత, దీన బంధువుడు బాబు జగ్గజీవన్ రామ్ విగ్రహాన్ని భీమవరం అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ వద్ద ఏర్పాటు చేయాలని జిల్లా ఎంఆర్పీఎస్,ఎంఎస్పీ,ఎంఎల్ఎఫ్ నాయకులు మంగళవారం శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజుకు,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీలకు వినతి పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దీనికి సంబందించిన ప్రక్రియను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంఆర్పీఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు చెట్టెం ఝాన్సీరాణి,ఎంఆర్పీఎస్ గౌరవాధ్యక్షులు కంకట రత్న కుమార్, మహజన్ సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు గరికపూడి జేమ్స్ రాజు, పలివెల మోసే,గొల్లవానితిప్ప మాజీ సర్పంచ్ బోకూరి విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి -డాక్టర్ చినమిల్లి







**నరసాపురం,మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీ వై ఎన్ కళాశాలలో వార్షిక దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా. చినమిల్లి సత్యనారాయణ రావు పాల్గొని, విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ, ' మీ జీవితం మొత్తంలో ఈ కళాశాల జీవిత సమయం ఎంతో విలువైనదని, ఇక్కడ నుంచే మీ అసలు జీవిత ప్రయాణం ఆరంభమవుతుంది, ఇక్కడ మీరు నేర్చుకున్న పాఠాలు, సంస్కారం, ప్రవర్తన పైనే మీరు సమాజంలో ఏ విధమైన పాత్ర పోషిస్తారనే విషయం అవగతమవుతుందని అన్నారు.ఇక్కడ ఉన్నంతవరకు మీ జీవితం ఎంతో సంతోషంగా, ఉల్లాసంగా స్నేహితులే ప్రపంచంగా గడుపుతారు. కానీ బయట ప్రపంచం వేరేగా ఉంటుంది. క్రమశిక్షణ, సమయపాలనతో మంచిగా చదువుకుని, ఒక మంచి ఉద్యోగం సంపాదించి, జీవితంలో సెటిల్ అయితే ఒక రకంగా, అల్లరి చిల్లరగా తిరిగితే మన లైఫ్ మరో రకంగా మలుపు తిరుగుతుందని చినమిల్లి అన్నారు. మీరంతా మంచిగా చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ఇక్కడ నుంచే, ఇప్పటి నుండి మీ గమ్యాన్ని చేరడానికి ఒక మంచి మార్గాన్ని అనుసరించితే విజయం మీ సొంతమవుతుందని 'అన్నారు. అనంతరంకళాశాల విద్యార్థులకు మెరిట్ పత్రాలను, మెడల్స్ ను పంపిణీ చేసిన తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి పోలిశెట్టి శ్రీ రఘురామ రావు, గవర్నింగ్ బాడీ సభ్యులు చేగొండి సత్యనారాయణ మూర్తి, రెడ్డప్ప ధవేజి, అకడమిక్ అడ్వైజర్ ఆర్.వి.సుబ్బారావు, డా.కోసూరి సూర్య ప్రకాశ నారాయణ వర్మ, పి.జి.డైరెక్టర్ డా. ఎన్. చింతారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, బి.ఎడ్.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శాంతి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభిమానులతో కొత్తపల్లి సమావేశం



నరసాపురం,మేజర్‌న్యూస్: మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు అభిమానులతో సమావేశమయ్యా రు. మంగళవారంఆయన నివాసం దగ్గర నియోజకవర్గానికి చెందిన అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సోమవారం సుబ్బారాయుడు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. బుధవారం తాడేపల్లిగూడెంలో జనసేన తెలుగుదేశం ఉమ్మడిగా భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. సభకు నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున హాజరుకావాలని సుబ్బారాయుడు అన్నారు. ఈ సమావేశంలో ఆయన సోదరుడు మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు. సభకు హాజరైన పలువురు మాట్లాడుతూ జనసేన పార్టీలో చేరటం సరైన నిర్ణయం అని అన్నారు.

## చంద్రశేఖర్ ఆజాద్ చరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలి



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: స్వాతంత్ర్య పోరాటంలో ఉవ్వెత్తున ఎగిసిన విప్లవ వీరుడు, స్వేచ్ఛాయుత భారతదేశం కోసం బలిదానమైన చంద్రశేఖర్ ఆజాద్ లోని పోరాట ప్రతిమ దేశభక్తి భావాలను నేటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల ఉపాధ్యాయులు వేదుల జనార్ధన రావు పిలుపునిచ్చారు. మంగళవారం వంకవారి గూడెం వాల్మీకి విజ్ఞాన్ కేంద్రం పాఠశాల నందు విప్లవ సింహం చంద్రశేఖర్ ఆజాద్ బలిదానం పైన వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల ప్రధానాచార్యులు ఎం.వి.స్ సుబ్రహ్మణ్య అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి దేశానికి వారు చేసిన సేవను విద్యార్థులకు వివరించారు నేటి యువత వారి దేశభక్తిని పోరాటపటమను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి కామేశ్వరి, ఆర్ దుర్గారాణి, కే మంజు, కే అంజలి, కె రవి ప్రసాద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** హెచ్ ఐ వి ఎయిడ్స్ నివారణ తీసు కోవల సిన జాగ్రత్తలపై గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగ వారి సమర్పణలో జీలుగుమిల్లి జాతీయ రహదారి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద హెచ్ఐవి ఎలా వస్తుందో ఎలా రాదు అనే విషయాలపై అవగాహన కొరకు హెచ్ఐవి నిర్ధారణకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అర్బన్ హెల్త్ కేంద్రం ఏర్పాటు చేసినటువంటి ఐసిటిసి సెంటర్స్ కి వెళ్లి రక్త పరీక్ష చేయించుకోవాలని ఒకవేళ వ్యాధి నిర్ధారణ అయితే సిడి ఫోర్ కౌంట్‌తో సంబంధం లేకుండా ఏఆర్టి మందులు వాడాలని 1097 టోల్ ఫ్రీ నెంబర్ హెచ్ఐవి 2017 యాక్ట్ ఎన్ఏసిఓ యాప్ డౌన్లోడ్ రక్త దానం చేయవలసిన అవసరం దానివల్ల కలిగే లాభాలు పిపిటిసిటి సెంటర్స్ అలాగే టీబీ,క్షయ వ్యాధి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణ పొందిన కళాకారులు వీధి నాటిక ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో పాటల ద్వారా నాటికల ద్వారా హాస్యపు సన్నివేశాలతో తమ ప్రదర్శన చేసి ప్రజలను ఆకట్టుకునేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఏఎన్ఎంలు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి సభకు తరలిన బిజెపి శ్రేణులు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఏలూరులో నిర్వహించే కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ రాను ఒడడంతో ఆ సభకు మండలం నుంచి బిజెపి శ్రేణులు మంగళవారం భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ ఆధ్వర్యంలో మండలం నుంచి బిజెపి శ్రేణులు సమావేశానికి తరలినట్లు ఆయన తెలిపారు.